

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

10 మే 2025 పేజీలు : 08 శనివారం




## ఆపరేషన్ సింధూర్..తో

# నెల్లూరు హై అలర్ట్

పాక్ ఉగ్రదాడులపై కేంద్రం హోంశాఖ ఆదేశాలతో నెల్లూరు పోలీస్ విస్తృత తనిఖీలు

నెల్లూరు, మేజర్‌న్యూస్ బ్యూరో :

భారత్ పాక్ ఉగ్ర స్తావరాలపై జరుపుతున్న ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా నెల్లూరులో హైఅలెర్ట్ ప్రకటించారు. భార త్ పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు చేసిన నేపథ్యంలో నెల్లూరులో హైఅలెర్ట్ నెలకొంది. భారత్ పాకిస్తాన్ నడుమ ఉగ్రవాద యుద్ధం నడుస్తున్న నేపథ్యంలో.. కేంద్ర హోం శాఖ దేశావ్యాప్తంగా అన్నీ రాష్ట్రాలకు హై అలెర్ట్ ప్రకటించింది. ఈ క్రమంలో నెల్లూరు జిల్లా తీర ప్రాంతంలో ఉండటంతో ప్రత్యేకంగా కేంద్రం హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో శ్రీహరికోట అంతరిక్ష కేంద్ర ఉండటం, అలాగే కృష్ణపట్నం పోర్ట్‌తోపాటు సముద్ర తీర ప్రాంతం కలిగిన నెల్లూరును ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉండవచ్చని ముందస్తు జాగ్రత్తగా హైఅలెర్ట్ ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో అన్నీ ప్రాంతాలలో గస్తీని ముమ్మరం చేశారు. లాడ్జీలపై దాడులు నిర్వహించి అనుమానిత వ్యక్తులుంటే.. అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. లాడ్జీలపై దాడులు నిర్వహించి తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. ఈ సందర్భంగా లాడ్జీల యాజమాన్యంకు అనుమానిత వ్యక్తుల కదలికలపై పలు సూచనలు, హెచ్చరికలు పోలీసులు జారీ చేశారు. నెల్లూరు తీర ప్రాంత పరిధిలో ఉండటంతో జిల్లా పోలీస్‌శాఖ అప్రమత్తమై అనుమానితుల కదలికలపై పటిష్ట నిఘా ఉంచినట్లు తెలుస్తోంది.

## సముద్ర తీర భద్రతపై పటిష్ట చర్యలు

### ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి

నెల్లూరు/ ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :

సముద్ర తీర ప్రాంత భద్రతపై ఆదానీ కృష్ణపట్నం సీపోర్టు, ఏపీ జెన్కో అధికారులతో సమన్వయ సమావేశాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో తీర ప్రాంతాల్లో అప్రమత్తమై, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించుటకు ఆదానీ కృష్ణపట్నం సీపోర్టు, ఏపీ జెన్కో ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ఆదానీ కృష్ణపట్నం సీపోర్ట్, ఏపీ జెన్కో భద్రతకు సంబంధించిన ప్రస్తుత భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది యొక్క పనితీరు, భవిష్య త్తులో తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. యుద్ధ ప్రభావం తీర ప్రాంతాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై, ఆదానీ కృష్ణపట్నం సీపోర్టు, ఏపీ జెన్కో మెరైన్ పోలీసుల సహకారంతో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టడంతోపాటు, తీర ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేయాలని



-మిగతా 2లో



◆ అభివృద్ధి విషయంలో..

# రాజీపడే ప్రసక్తే లేదు



కార్పొరేషన్ అధికారులతో మంత్రి నారాయణ స్పష్టం

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

గత ఐదేళ్లలో నెల్లూరు నగరంలో కుంటుపడిన అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు అహర్నిశలు పని చేస్తానని.. రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్‌తో పాటు.. కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు కోఆర్డినేటర్లు, అధికారులతో ఆయన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరాభివృద్ధిపై

-మిగతా 2లో

కొండాయపాలెం గేట్, బీవీ నగర్‌వాసుల

# దశాబ్దాల కల నెరవేరనుంది

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

కొండాయపాలెం గేట్, బీవీ నగర్‌వాసుల దశాబ్దాల కల నెరవేరనుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో కొండాయపాలెం గేట్, బీవీ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జిలపై వివిధ శాఖల అధికారులతో శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మీడియాతో.. మాట్లాడుతూ కొండాయపాలెం గేట్, బీవీ నగర్ వాసుల దశాబ్దాల కల నెరవేరనుందన్నారు.

-మిగతా 2లో

# టీడీపీలోకి అచ్యుత్ రెడ్డి



- విడవలూరులో వైసీపీ భూస్థాపితం..
- చంద్రబాబు విధానాల పట్ల ఆకర్షితులై టీడీపీకి 'జై'కొడుతున్నారు
- విభేదాలు పక్కన పెట్టి గ్రామాభివృద్ధి కోసం పాటు పడండి
- వైసీపీ నేతలను టీడీపీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విడవలూరు, మేజర్‌న్యూస్ :

విడవలూరు మండలంలో వైసీపీ ఖాళీ అయింది. వైసీపీ జిల్లా రైతు సంఘ అధ్యక్షులు పూండ్ల అచ్యుత్ రెడ్డి ఆ పార్టీ వీడి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన తన అనుచరులతో కలిసి తెలుగుదేశంలో చేరారు.

02లో

## చెన్నకేశ్వరస్వామి ఆలయ

# కుంభాభిషేకంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** చెన్నకేశవ స్వామి వారి అనుగ్రహంతో నిడుముసలి గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకూరు పేట మండలం నిడుముసలి గ్రామంలో శ్రీదేవి భూదేవి చెన్నకేశ్వరస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట, కుంభాభి షేకం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి గ్రామస్థులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ఆశీర్వచనాలు అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో నిర్మించిన ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములిని చేసిన నిడుముసలి వాసులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. నిడుముసలి శ్రీదేవి భూదేవి చెన్నకేశ్వరస్వామి ఆలయం భవిష్యత్ తరాలకు పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షిం చారు. చెన్నకేశవస్వామి ఆశీస్సులతో నిడుముసలి వాసులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దువ్వూరు పావనిరెడ్డి, నాయకులు చెంచుకిషోర్ యాదవ్, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, స్థానిక నాయకులు మధు సూదన రెడ్డి, చైర్మన సుధాకర్ రెడ్డి, చైర్మన్ సురేష్ రెడ్డి, వినీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి రాహుకాల పూజలు

**నెల్లూరు కల్చరల్, మేజర్ న్యూస్ :** నెల్లూరు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం, దుర్గామిట్ట నందు శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గం నిత్య చండీ హెూమం, విశేష రాహుకాల పూజలు సహస్రనామార్చన, ఖడ్గమాల పూజ, లలితా సహస్రనామం జరిగాయి. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం గాజులు, కుంకుమ, ప్రసాద బెల్లం పొంగలి స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు వేద పారాయణం, 6.30 గంటలకు సంధ్యా మేళం, 7.30 గంటలకు కుంభ హారతులు, 8 గంటలకు పల్లకి సేవ కార్యక్రమం జరిగాయని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి తెలిపారు.



## కొండాయపాలెం గేట్, బీవీ నగర్‌వాసుల దశాబ్దాల కల నెరవేరనుంది

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎప్పటికప్పుడు కొండాయపాలెం గేట్, బీవీ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జిలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా జూన్ నెలాఖరులోపు రైల్వే అండర్ బ్రిడ్జిలకు టెండర్లు పూర్తికి రైల్వే అధికారుల హామీ ఇచ్చారని, దేవుడు దయతలిస్తే జూన్ నెలాఖరులోపు టెండర్లు పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. స్థానిక ఎమ్మెల్యేగా రైల్వే అండర్ బ్రిడ్జిల కోసం తాను శక్తికి మించి కృషి చేస్తున్నానని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో ఎట్టి పరిస్థితుల్లో కొండాయపాలెం గేట్, బీవీ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జిలను సాధిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.



## టీడీపీలోకి అచ్యుత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

విడవలూరు, రామతీర్థం, గాజుల దిన్నె, రామచంద్రాపురం, రామతీర్థం, వావిళ్ళ, దండిగుంట, దంపూరు తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా దంపూరు సర్పంచ్ ఇనగంటి సురేందర్ రెడ్డి, దండిగుంట సర్పంచ్ బెల్లంకొండ సుప్రజ, విడవలూరు సర్పంచ్ యాటగిరి ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ కొమ్మిరెడ్డి మురళి రెడ్డి, చౌకిచర్ల మాజీ సర్పంచ్ అళగిరి వినోద్, సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఏనేటి ప్రసాద్, రామతీర్థం ఆలయ మాజీ ఛైర్మెన్ నాటారు చంద్రయ్య, అలగానిపాడు ఎంపీటీసీ చింతాడి జగన్మోహన్, మాజీ ఉప సర్పంచ్ పొన్నం సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ వెంకట రమణ, వీరారెడ్డి పల్లి ఉప సర్పంచ్, గౌడ సంఘం అధ్యక్షులు కోసూరు రవిలతో పాటు విడవలూరు మండల వైసీపీ సీనియర్ నాయకులు నిమ్మల రవీంద్ర, మౌలాలి, పొన్నపూడి తాతారావు, కాటం శీనయ్య, ఆవుల సుధీర్, కంది మునిస్వామి, కంది వేణు, చేబ్రోలు జనార్దన్ తదితర నాయకులను పేరు పేరునా స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఇది వ్యక్తులకు సంబంధించిన మార్పు కాదని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మాత్రమే ఈ రాష్ట్రం బాగుపడుతుందన్న ప్రజల లో వస్తున్న మార్పుకు సంకేతమన్నా రు. తెలుగుదేశం పార్టీ పేదల ఆకాంక్షలను, యువత ఆశలను, మహిళల సాధికారతను, రైతుల సంక్షేమాన్ని కాపాడే పార్టీగా ఆమె అభివర్ణించారు. విభేదాలకు తావు లేకుండా అభివృద్ధి అనే ఏకైక లక్ష్యంతో పని చేసి పెట్టి గ్రామా భివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ సందర్భంగా అభివృద్ధే టీడీపీ నినాదం, సంక్షేమమే చంద్రబాబు నాయుడు విధానమన్నారు.



**వేమిరెడ్డి దంపతుల అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై టీడీపీలో చేరాం..**

అనంతరం వైసీపీ నాయకులు పూండ్ల అచ్యుత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు చేస్తున్న అభివృద్ధి, పార్టీలకతీతంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై టీడీపీలో చేరుతున్నట్లు ప్రటించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో కోవూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన మాట మీద నమ్మకంతో వైసీపీ వీడి టీడీపీలోకి వచ్చిన తన అనుచరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘ చర్చ జరిపారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోయే పనులు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. భగత్‌సింగ్ కాలనీలో శాశ్వత ఇంటి పట్టాలకు క్యాబినెట్ ఆమోదం తెలపడంలో కృషి చేసిన మంత్రి పొంగూరు నారాయణకు టీడీపీ నేతలు, భగత్‌సింగ్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ.. డ్రైనేజీలలో సిల్ట్‌ను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. నెల్లూరు సిటీలో 5 వేల మందికి శాశ్వత పట్టాలు ఇప్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇంటింటికి కులాయి కనెక్షన్ కూడా ఇస్తామన్నారు. ఆ దిశగా అధికారులు పని చేయాలని తెలియజేశారు. 22 ఎకరాలలో మార్కెట్ ఏర్పాటు బాధ్యత కార్పొరేషన్‌కి అప్పగిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ జాబ్‌మేళా కార్యక్రమాన్ని ఈనెల 18వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళాలో పది ఐటీ కంపెనీలు పాల్గొనబోతున్నాయని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిటీ నియోజకవర్గంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని.. టీడీపీ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఓటేసిన ప్రజల కోసం నిరంతరం పని చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మంత్రి అన్నారు. సమావేశంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, కోఆర్డినేటర్లు హాజరయ్యారు.

## సముద్ర తీర భద్రతపై పటిష్ట చర్యలు :

## ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి



(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. పోర్టు యొక్క భద్రతను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు శాఖ భావిస్తోంది. జిల్లాలోనే పోర్టు ఒక ముఖ్యమైన ప్రాంతమని, పోర్టు యాజమాన్యం సమన్వయంతో భద్రతను పటిష్టంగా ఉంచాలని, అది పోలీసు శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భద్రతా వ్యవస్థ ను మెరుగుపరడచడం, ఇందులో సీసీ టీవీ కెమెరాలు, ఇతర నిఘా పరికరాల ఏర్పాటు చేసి, డ్రోన్స్, బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తూ.. మరింత పటిష్టం చేయాలని సూచించారు. పోర్టు పరిసర ప్రాంతాల్లో నిఘా పెంచడం, క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. పోర్టులోకి వచ్చే.. బయటకు వెళ్లే వాహనాలు, వ్యక్తుల యొక్క తనిఖీని మరింత కట్టుదిట్టం చేయాలన్నా రు. పోర్టు భద్రతా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, వారి సామర్థ్యాన్ని పెంచాలని పేర్కొన్నారు. కోస్ట్ గార్డ్, ఇతర సంబంధిత భద్రతా సంస్థలతో సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పోర్టులో పని చేసే శాశ్వత, కంట్రాక్టు ఉద్యోగులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం ద్వారా భద్రతా చర్యలను మరింత సమర్థవంతంగా ఉండాలని పేర్కొన్నారు. లైట్ హౌస్, తీర ప్రాంతంలోని గ్రామాల్లోను మెరైన్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి, తీరప్రాంత గ్రామస్థులను అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సముద్రంలో చేపల వేటపై నిషేదం ఉన్నందున మత్స్యకారులను వేటకు వెళ్ళవద్దని, తీర ప్రాంతంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే షిప్పులు, అనుమానస్పద వ్యక్తులు ఎదురుపడితే సమాచారాన్ని మెరైన్ లేదా స్థానిక పోలీసులకు అందించాలని సూచించారు. ప్రజలు కూడా పోర్టు యొక్క భద్రతకు సహకరించాలని, ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆదానీ కృష్ణపట్నం సీపోర్టు, ఏపీ జెన్కో, స్థానిక పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఉదయగిరి మండలం గండిపాలెంలో వైసీపీ ఖాళీ

- మండల ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య ఆయన అనుచర వర్గం టీడీపీలో చేరిక
- తెలుగుదేశం కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- పార్టీలో వ్యక్తిగత అజెండాలు ఉండవు.. టీడీపీ పార్టీ అజెండాను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపికి ఎదురుగాలి వీస్తుంది. వైసీపీకి కంచు కోటగా ఉన్న ఉదయగిరిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో కంచుకోట బద్దలవుతుంది. గత 40 సంవత్సరాలుగా ఒకే కుటుంబం చేతిలో ఉన్న ఉదయ గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అడుగు పెట్టి వైసిపి కోటను బద్దలు కొట్టారు. సుమారు తొమ్మిది వేల ఓట్ల మెజార్టీతో ప్రతిపక్షానికి ముచ్చమటలు పట్టించారు. ఎన్నికలు జరిగి దాదాపు పది నెలల సమయం దాటింది. మొదటినుంచి ఆయనది ఒకే బాణం ఒకటే మాట, ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు, ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు, వైసిపి నుండి ఎంతో మంది నాయకులు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. స్థానిక నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాతనే, వారి మద్దతుతోనే టిడిపిలోకి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేర్చుకుంటున్నారు. అందులో భాగంగా గత వారంలో వరికుంటపాడు మండలం కొండారెడ్డిపల్లి నుండి భారీగా వైసీపీ నుండి టిడిపిలో చేరారు. శుక్రవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామానికి చెందిన, ఉదయగిరి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాముల రమణయ్య, కొండా మధుసూదన్ రావు, వారి అనుచర వర్గం, ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు, మండల నాయకత్వం గ్రామ నాయకత్వం సారథ్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో వైసిపికి ఎదురు దెబ్బ తగిలింది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి మండల ఉపాధ్యక్షులు గుంటుపల్లి మాలకొండయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాముల రమణయ్య, కొండ మధుసూదన రావు, పాముల శ్రీనివాసులు, పాముల రాజా, ఉంటా చెంచయ్య, అన్నా బత్తిన మాధవ, షేక్ ఖాదర్ బాషా, షేక్ ఖాజాబీ, ఎస్కె సత్తార్, ఎస్కే సద్దాం, బుడం గుంట్ల వెంకటేశ్వర్లు, మాదాల కొండయ్య, సర్పంచ్ గొల్లపల్లి కల్పన, గొల్లపల్లి రమేష్, రాపల్లి శ్రీను, రెడ్ల దీన్నే గురు ప్రసాద్, ఎస్ కే జానీ, గోగు కాశయ్య, ఎస్ కే జిలాని, ఎస్కే రజ్జు, ఎస్కే రహిమాన్, రాజుపాలెం ప్రసాద్, వేదిబాటు నాగభూషణం, గొల్లపల్లి జేమ్స్, బిల్లుపాటి సుబ్బయ్య, శనిగల గోపికృష్ణ, అన్నా బత్తిన మాధవ తదితరులకు తెలుగుదేశం కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య మాట్లాడుతూ.. నిత్య కృషివలుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని కొనియాడారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడునై తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. మొదటి నుండి టీడీపీ అంటే వీరాభిమానం అన్నారు. ఎన్టీఆర్ విగ్రహాలను దాతృత్వం చేశానని తెలిపారు. ఇంకా కూడా విగ్రహాలను అందజేస్తామన్నారు. పార్టీ విధివిధానాలతో పార్టీని బలోపేతం చేయడమే కాకుండా, గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అదేవిధంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు పాముల రమణయ్య మాట్లాడుతూ.. ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రజలతో మమేకం అవడం నాకున్న అలవాటు అని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతినిత్యం కృషి చేస్తానని తెలిపారు. అందులో భాగంగా ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే సభ ముఖంగా క్షమాపణ తెలుపుతున్నాను అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో పనిచేయాలన్న సంకల్పంతో పార్టీ మారానని, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, సహకారం అందించాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం ,గ్రామ అభివృద్ధికి పాటుపడటం నా ఏకైక లక్ష్యం అజెండా అని తెలిపారు. ఏ పార్టీలో ఉన్న నిబద్ధతతో పని చేయడం నా ఆశయం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో వ్యక్తిగత అజెండాలు ఉండవని పార్టీ అజెండాను ముందుకు తీసుకుపోవడమే మనందరి కర్తవ్యం అని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలను నిర్వీరం చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని మరిచి రాజారెడ్డి రాజ్యాంగం నడిపారని అందుచేతనే అనేకమంది జైలు పాలు అయ్యారన్నారు. వ్యవసాయం రంగం గత ప్రభుత్వంలో కుంటుపడిందన్నారు. విద్యుత్, ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ శాఖలు పేరుకే గాని అప్పటి ప్రభుత్వంలో పనులు జరగలేదన్నారు. వాటన్నిటిని గాడిలో పెడుతూ ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి మనమందరం అండగా ఉండాలన్నారు. ఎనిమిది మండలాలతో కలిపిన నియోజకవర్గంలో రెండున్నర మండలాలకు మాత్రమే సోమశిల జలాలు అందుతాయని మిగిలిన మండలాల రైతులు బోరు బావుల మీదే ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తున్నారన్నారు. వారి విద్యుత్ కష్టాలు అనేకం ఉన్నాయని తెలిపారు. వాటన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానన్నారు. శుక్రవారం ఉదయగిరి మండలం, గ్రామ నాయకత్వంలో టీడీపీలో చేరిన వైసిపి నాయకులు అందరికీ శుభాభివందనాలు తెలియజేశారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్కే రియాజ్, బొజ్జ నరసింహులు, గడ్డం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులు మతకాల శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షులు బత్తిన నరసింహారావు, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, ఐ-టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు ఉమా సాయిరాం, ఆడుసుమల్లి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు మట్ల శాంతి, ఇతర మండల, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## వాళ్లు టూరిస్టులు.. వస్తారు, పోతారు..

- వారి వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదు
- 2029లో వైసీపీదే అధికారం : వీరి చలపతిరావు



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీని వీడుతున్న వారంతా టూరిస్టులని వారు వస్తుంటారు పోతుంటారని వారేమీ పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీలో లేరని మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు పేర్కొన్నారు. ఈ మేరకైన గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నుంచి ఒకరిద్దరూ పోయినంతమాత్రాన పార్టీ ఖాళీ కాదని, వైసిపి ప్రజాదరణ కలిగిన పార్టీ అని నాయకులు పోయినంతమాత్రాన ప్రజలు తమకు అండగా ఉండాలని గుర్తు చేశారు. 2029లో తిరిగి వైసీపీ అధికారాన్ని చేజిక్కించుకుంటుందని గత ఎన్నికల్లో కూడా 40శాతం ఓటు బ్యాంకును సంపాదించిన పార్టీగా వైసీపీ అవతరించిందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఎలా గెలిచిందో అందరికి తెలుసు అని ఇప్పటికే ఆ పార్టీ చేస్తున్న అన్యాయాలు అక్రమాలు అక్రమ అరెస్టులు ద్వారా వైసీపీకి మరింత ప్రజాదరణ పెరిగిందని గుర్తు చేశారు. వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్లిన వారంతా తిరిగి వైసిపికి వస్తామని తమకు ఫోన్ చేస్తున్నారని అయితే తమకు ఇప్పుడు అధికారం లేదు కాబట్టి మీరు అక్కడే ఉండమని మేము సూచనలు చేస్తున్నామని అన్నారు. వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్న వారు ఎందుకు చేరుతున్నారు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం అధికారం కోసం సుప్రయోజనాల కోసమే పార్టీని వీడుతున్నట్లు ఆయన తెలిపారు.

## 1వ తరగతిలో ఉచిత అడ్మిషన్లు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12 (1)(సీ) ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ఉచిత అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖ అధికారి ఎం.దిలీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలో 25శాతం సీట్లు 1వ తరగతిలో ఉచిత అడ్మిషన్ల కోసం ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా ఈనెల 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బలహీనవర్గాలకు చెందిన బీసీ, మైనారిటీ, ఓసి కుటుంబాలు గ్రామీణ ప్రాంతంలో 1,20,000 పట్టణ ప్రాంతంలో 1,44000 మించకుండా ఆదాయం కలిగిన వారు అర్హులని తెలిపారు. సీబీఎస్ఈ అనుసరిస్తున్న పాఠశాలల్లో ప్రవేశం కోసం ఏప్రిల్ 2, 2019 నుండి మార్చి 31, 2020 మధ్య జన్మించి ఐదు సంవత్సరాలు వయసు నిండి ఉండాలన్నారు. అదేవిధంగా స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న పాఠశాలల్లో ప్రవేశం కోసం జూన్ 2,2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఐదు సంవత్సరాలు నిండి ఉండాలని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని శుక్రవారం తెలిపారు.

## అన్నదాత పథకానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి అన్నదాత సుఖీభవ పథకాలకు మార్గదర్శకాలు విడుదల చేసినట్లు కావలి మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.లలిత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఒక సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 14వేలు కేంద్ర ప్రభుత్వం 6వేలు చొప్పున 20వేల రూపాయలు వ్యవసాయ సాగు ఖర్చులు కొరకు వారి అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఆర్‌బీకే కేంద్రంలో దీనికి సంబంధించిన వివరాలు ఉంటాయని తెలిపారు. మే నెల 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో అర్జీలు స్వీకరించబడతాయని తెలిపారు. ఈ స్కీము నందు ఒక సంస్థకు చెందిన భూములు రాజ్యాంగ పదంలో ఉన్నవారు, రిటైర్డ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పదివేలపైన పెన్షన్ తీసుకొని వారు అర్హులు కాదని తెలిపారు. వ్యవసాయ ఉద్యాన సిరి కల్చర్ లో సాగు భూమి ఉన్న ప్రతి రైతు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులని తెలిపారు. ఆగ్రో ఫారెస్ట్ ఉన్న పొలాలు అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులవుతారని తెలిపారు. ఈ డేటా వెరిఫికేషన్ గ్రామస్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, డేటా వెరిఫికేషన్ తర్వాత ఆర్టిజిఎస్ పోర్టల్ లో డేటా రీ వ్యాల్యూ డేట్ అవుతుందని అలాగే ఫైనల్ లిస్ట్ గ్రామస్థాయి రైతు సేవ కేంద్రం సహాయకులకు వస్తుందని వారు ఫేషియల్ ఈ కేవైసీ ద్వారా ఆయా రైతులను మరల నమోదు చేసినట్లయితే, వారు చివరకు అన్నదాత సుఖీభవ పథకానికి అనహులవుతారని తెలిపారు. ప్రతి రైతు తమ ఆధార్, భూమి వివరాలతో మీ పరిధిలోని రైతు సేవా కేంద్రం సహాయకులను కలిసి వివరాలు పరిశీలించి తెలుసుకోవాలని కోరారు.

# పబ్లిక్ ప్రాపర్టీకి ప్రహరీ నిర్మించాలి

## ఎంపీడీవోకు సూచించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోనే సత్యనారాయణ లేఔట్‌లో ప్రజా అవసరాల కోసం కేటాయించిన 286 అంకణాల స్థలం అన్యాక్రాంతమవుతోందని గత కొన్ని రోజులుగా అక్కడి స్థానికులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆ స్థలాన్ని పరిశీలించారు. పబ్లిక్ ప్రాపర్టీ స్థలంలోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశిస్తే లోపలెయ్యాలని పోలీసులను సూచించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లేఔట్లలో అక్రమాలు పెరిగిపోయాయని, లే అవుట్‌లలో ప్రజా అవసరాల కోసం పది శాతం స్థలం కేటాయించాల్సి ఉంటే కొందరు వదిలినట్లు చూపి ఆ స్థలాలను కూడా అమ్మేసుకోవడం దుర్మార్గమన్నారు. సత్యనారాయణ లేఔట్‌లో నాలుగు కోట్ల విలువ చేసే 286 అంకణాలు రిజర్వుడు స్థలాన్ని తప్పుడు పత్రాలతో కాజేసే ప్రయత్నం చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. ఈ స్థలంపై హైకోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చిన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. గతంలో హైకోర్టు పంచాయతీ యాక్ట్ ప్రకారం ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని సూచించినప్పటికీ పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందన్నారు. చుట్టుపక్కల ఓపెన్ స్పేస్ ఎక్కడా లేదని, పిల్లలు ఆడుకునే స్థలం కూడా కాజేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. పబ్లిక్ ప్రాపర్టీ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానిక ప్రజల పైనే ఉందని, ఈ స్థలంలో ఎవరైనా అడుగుపెడితే తాట తీయండి.. మీ వెనుక నేనున్నానంటూ సోమిరెడ్డి హామీని ఇచ్చారు. సత్యనారాయణ లేఔట్ లోని పబ్లిక్ ప్రాపర్టీ రక్షణకు అంచనాలు రూపొందించి వెంటనే ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ఎంపీడీవోకి సూచించారు. అంతేకాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు ఆడుకునేలా పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. స్థానికులు ఈ స్థలానికి ఎన్టీఆర్ పార్కుగా నామకరణం చేసి ఏర్పాటు చేసిన బోర్డును సోమిరెడ్డి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. పార్క్ అభివృద్ధికి సోమిరెడ్డి భరోసా ఇవ్వడంతో ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ ట్రేడర్స్ లేఅవుట్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, మండల టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంపులూరి అరుణ, ఏఎంసి డైరెక్టర్ పోతుగుంట రామలింగయ్య, టీడీపీ సీనియర్ నాయకులు కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు బ్రహ్మదేవి చంద్రశేఖర్, స్థానికులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల మాటున ఐదు కోట్ల అవినీతి



- నిజ నిర్ధారణ కమిటీ జిల్లా నూతన సభ్యులు ఎంపిక
- జిల్లా కన్వీనర్ కొప్పాల రఘు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పనుల్లో 14 మండలాల్లోనే 5 కోట్ల రూపాయల పైనే అవినీతి జరిగిందని ఉపాధి పనుల నిజ నిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ కొప్పోల రఘు పేర్కొన్నారు నెల్లూరు నగరంలోని హోటల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లుగా జరిగిన ఉపాధి పనులను పరిశీలిస్తే కోట్లాది రూపాయల అవినీతి బయటపడుతుందన్నారు. 100 రోజులు ఉపాధి పనులలో తప్పుడు కొలతలు, యంత్రాలు, తప్పుడు రికార్డులతో ఎస్సీ ఎస్టీ వర్గాల పేర్లపై బోగస్ జాబ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు తెరిచి లక్షల రూపాయలు జమ చేసి ఉపాధి హామీలో పనిచేస్తున్న అధికారులు స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఉన్న రాపూరు మండలం 76 లక్షలు, కొండాపురంలో 86 లక్షలు, కలిగిరి మండలం 30 లక్షలు, కలువాయి మండలంలో 58 లక్షలు ఇలా ప్రతి మండలంలో అవినీతి జరిగిందన్నారు. అవినీతిని వెలికి తీసేందుకు నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశామని నూతన జిల్లా కన్వీనర్గా తాను బాధ్యతలు నిర్వర్తిస్తానని కో కన్వీనర్ మీదురీ కళ్యాణ్ సుందర్, మెంబర్లు శేషం సుదర్శన్, పెగడలాంగారి చిన్న అంజిల్, కలపాటి వెంకట నారాయణ, ఎస్కే చాన్ బాషా, మనోహర్, మాణికల మురళీ, ఎన్.విజయమ్మ, న్యాయవాది అరవ దొరస్వామితో ఈ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఒక కలువాయి మండలంలో చిన్న గోపవరం 162 ఎస్సీ, ఎస్టీ వర్గాల పేర్లపై బోగస్ జాబ్ కార్డులు వెలుగు చూసాయని కుల్లూరు గ్రామంలో డి.పెంచల రెడ్డి ఎస్సీ పేర్లపై బోగస్ జాబ్ కార్డు వెలుగులోకి వచ్చిందన్నారు. తర్వాత నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజనిర్ధారణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యుద్ధ రంగంలో భారత సైనికుల పౌరుల ప్రాణ రక్షణార్థం

- రుద్ర పారాయణం నిర్వహించిన బీజేపీ శ్రేణులు
- మహంకాళేశ్వరుడు అండగా నిలవాలని పూజలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భరతవంశ భారతదేశ సంరక్షణ. సర్వశత్రు వినాశనం కోసం నెల్లూరు మూలపేట స్వర్ణ లింగేశ్వర ఆలయంలో మహంకాళేశ్వరుని అవగాహన చేస్తూ రుద్ర పారాయణం బీజేపీ కార్యకర్తలు నిర్వహించారు. ప్రభుత్వానికి సైన్యానికి మద్దతుగా యుద్ధరంగం ముగిసే వరకు బీజేపీ కార్యకర్తలు తనువు మనసును కార్యాచరణలో నిమగ్నమై ఉండాలని సోమరాజు పల్లి నాగఫణి శర్మ సంకల్పం చేయించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత మిడతల రమేష్ మాట్లాడుతూ.. పాక్ సైనికుల కాల్పుల్లో సత్యసాయి జిల్లాకు చెందిన తెలుగు బిడ్డ వీర జవాన్ మురళి నాయక్ అమరుడయ్యాడు. అమరుల త్యాగఫలం ఈ దేశాన్ని రక్షిస్తూ ఉంటుందని రమేష్ పేర్కొన్నారు. ఎస్-400 మిస్సైల్స్‌ను 2018లో 33వేల కోట్ల రూపాయలకు కొనుగోలు ఒప్పందం చేసినప్పుడు దేశంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు నిధులు దుర్వినియోగం అవుతున్నాయని విమర్శించారు. నేడు అవే యుద్ధరంగంలో పాక్ డ్రోన్ల మిస్సైల్స్‌ను రాకెట్లను అంతరిక్షంలోనే పేల్చేస్తూ భారత భూభాగానికి సుదర్శన చక్రం లాగా రక్షిస్తూ ఉంది. ఇస్లామిక్ ఉగ్రమూకలు పాక్ సైన్యం కలిసి మన దేశంపై యుద్ధం చేస్తున్నారు. వారి చేతిలో చైనా ఆయుధాలు కనిపిస్తున్నాయి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ధర్మం కోసమే యుద్ధం చేస్తున్న భారత్ సైన్యంకు సరిహద్దులలో పౌరులకు ప్రాణ నష్టం జరుగుకుండా ఉండేందుకు రుద్ర రూపంలో ఉన్న మహంకాళేశ్వరుడు అండగా నిలవాలని పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పద్మావతి నాగలక్ష్మి మిడతల లక్ష్మి, పూర్వజ, పూర్ణిమ, శిరీష, వీర రాఘవులు, చంద్ర, రంగరాజన్, అయిన కోట రఘురామయ్య, నరాల సుబ్బారెడ్డి, లక్ష్మణరావు, మూర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం డేవిస్ పేట గ్రామం పాగావారిపాలెంలో నిర్మలా దేవి ఫౌండేషన్, భీమ్ భారత్ సైనిక సంయుక్త ఆధ్వర్యంలో పదో తరగతి ఉత్తమ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు అభినంద సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నెల్లూరు జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, శ్రీ లలితా మహేశ్వరి ఆశ్రమం పీఠాధిపతి డాక్టర్ రామాయణం మహేష్ స్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. నిరంతర నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంఈఓ సునీల్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో, భీమ్ భారత్ సైనికులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** బీజేపీ కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి భూపాతిరాజు శ్రీనివాస వర్మని శుక్రవారం బీజేపీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర నాయకులు సురేంద్ర రెడ్డి ఇంటి వద్ద కలిసిన బీజేపీ సీనియర్ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు గౌడ్, జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కార్యదర్శి దువ్వూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఆశీర్వచనాలు : ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రంగనాయకులపేట బులియన్ మర్చంట్స్ ఫంక్షన్ హాల్లో జరిగిన బారసాల కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం హాజరై.. ఆర్యవైశ్య నాయకులు సాదు నాగార్జున కుమారుడు చిన్నారి నిడ్విత్ కార్తికేయను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన పలువురిని కలుసుకొని చంద్రశేఖర్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు.

## ఎమ్మెల్యే చొరవతో మోచి కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని యూనియన్ రోడ్‌లో నివాసముంటున్న 15 మోచి (ఎస్సీ) కులస్తుల కుటుంబాలు ఉన్నారు. 2013 నుండి రెవిన్యూ శాఖ ఆ కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలను నిలిపివేశారు. అప్పటినుండి ఆ కులస్తులకు సంబంధించిన వారి చదువులకు, సంక్షేమ పథకాలకు కులధృవీకరణ లేక 10 ఏళ్ల నుండి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకుని వెళ్ళగా సంబంధిత అధికారులతో మాట్లాడి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరుకు చొరవ చూపారు. దీంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డికి, రెవిన్యూ శాఖ ఉన్నత అధికారులకు ఆ కుటుంబాలు ధన్యవాదాలు తెలిపారు.



# డ్రైను కాలువల పూడికతీతకు అడ్డంకిగా చేపట్టవద్దు : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో డ్రైను కాలువలను ఆక్రమిస్తూ సమీప గృహాల వారు ఏలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టరాదని, డ్రైను కాలువల పూడికతీత పనులకు అడ్డంకిగా ఉంటే ఇంటికి సంబంధించిన మెట్లు, ర్యాంపులు, తదితర నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించేస్తామని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 8వ డివిజన్ సీఆర్‌పీ డొంక, తడికల బజార్, శ్రీరంగరాజపురం, రేబాల వారి వీధి, ఉస్మాన్ సాహెబ్ పేట, అరుంధతి పాలెం, రామచంద్రపురం, కామాటి వారి వీధి, కే.కే నగర్ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిల సూచనల మేరకు సుమారుగా ఒకటిన్నర కోటి రూపాయలతో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న, పెద్ద కాలువల్లో మొత్తం డీసిల్టేషన్ పని మొదలుపెట్టామని తెలిపారు. అన్ని డివిజన్లలో గ్యాంగ్ వర్క్ చేపట్టి డ్రైను కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్ల నుంచి పేరుకుపోయిన సిల్ట్‌ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోతుందని, దోమల శాశ్వత నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు. చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేస్తే జరిమానాలతో పాటు అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. నూతన భవనాలకు సంబంధించిన అసెస్మెంట్ ను పరిశీలించి, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ద్వారా కొలతలు వేయించి పన్ను డిమాండ్ నోటీసులను తనిఖీ చేశారు. నూతన భవన నిర్మాణాల వద్ద బిల్డింగ్ ప్లాన్, అనుమతులను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించారు. తడికల బజారు కూడలిలోని ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను కమిషనర్ తనిఖీ చేశారు. డివిజన్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను కమిషనర్ పరిశీలించి సిబ్బందికి వివిధ సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈ రహంతు జానీ, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సప్లిమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి : డీఆర్ఓ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈనెల 12 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కర్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని డిఆర్‌వో చాంబర్‌లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు మాట్లాడుతూ.. జిల్లాలో ఈ నెల 12 నుండి 20వ తేదీ వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, అలాగే మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు రెండవ సంవత్సరం వారికి పరీక్షలు జరుగుతాయన్నారు. అలాగే ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 28 నుండి జూన్ 1 వరకు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి మొత్తం 24,835 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, అందుకోసం మొత్తం 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా, అలాగే ప్రథమచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో తగినంత త్రాగు నీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. అదేవిధంగా పరీక్షల నిర్వహణకు అనువుగా కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ( నెంబర్ : 0861 - 2320312) ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్ఐవో వర ప్రసాద్ రావు, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి మధుబాబు, మున్సిపల్, విద్యుత్, వైద్య, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# పీఎంఎస్ఎంఏ గర్భవతులకు ఎంతగానో సహకరిస్తుంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పీఎంఎస్ఎంఏ గర్భిణీ స్త్రీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పీఎంపీ సభ్యురాలు జె.రమాదేవి అన్నారు. శుక్రవారం, నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని చంద్రమౌళి నగర్, మహాత్మా గాంధీ నగర్ యూపీహెచ్‌సీ నందు ప్రధాన మంత్రి సురక్ష మాతృ అభియాన్ సందర్భంగా కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. గర్భవతుల రక్షణ కోసం, జాగ్రత్త కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కృషిచేస్తున్నాయన్నారు. గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, గర్భస్థకాలంలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, ముందస్తుగా 12 వారాల్లోపు ఆశ, ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడీ కార్యకర్త వద్ద నమోదు చేయించుకుని క్రమం తప్పకుండా రెండు మోతాదులు టీడీ ఇంజక్షన్స్ వేయించుకోవాలన్నారు. గర్భస్థ కాలంలో ప్రతినెల వైద్యాధికారి వద్ద పరీక్షలు నిర్వహించుకోవాలని, గర్భస్థ కాలంలో ఐరన్, పోలిక్ మాత్రలు 180, క్యాల్షియం మాత్రలు 180, అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తద్వారా కచ్చితంగా హాస్పిటల్‌లో కాన్పులు, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, జననీ సురక్ష యోజన తదితర కార్యక్రమాలు సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ కొండాపురం వెంకటేశ్వర్లు, డిఇఓ మునీర్, పీహెచ్‌పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, సూపర్వైజర్ రమణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం నమోదు ప్రారంభం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం కంటేపల్లిలో 2025-26 సంవత్సరానికి గాను అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతుల వివరాలు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. అర్హులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14వేలు కేంద్ర ప్రభుత్వం రూ.6వేలు కలిపి మొత్తం రూ.20వేలు సహాయం అందించనుంది. మే 20వరకు రైతు సేవా కేంద్రం ద్వారా డేటా నమోదు కొనసాగుతుంది. కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి డి.హరి కరుణాకర్ రెడ్డి పరిశీలించారు. పథకానికి సంస్థల భూములు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపన్ను దాతలు, అగ్రో ఫారెస్ట్రీ రైతులు అర్హులు కారు. రైతులు తమ ఆధార్, భూమి పత్రాలతో నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులు తెలిపారు.

## పార్క్ శంకుస్థాపన పనులు పరిశీలన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో నేడు (శనివారం) ఉదయం 10:30 గంటలకు ఏపీఐఐసీ ఎంఎస్ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ నెంబర్ అల్లాబక్షు, టీడీపీ నాయకులు వాకా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆనంని కలిసిన రావులపల్లి వెంకట్ జ్యోతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నెల్లూరు రూరల్ నియోజవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర అంగన్వాడీ విభాగ కార్యదర్శిగా నూతనంగా నియమితులైన రావులపల్లి వెంకట జ్యోతి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతరెడ్డి పాలెంలోని ఆనం విజయకుమార్‌రెడ్డి నివాసం నందు వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఏసీ నగర్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 1వ డివిజన్ వైసీపీ నాయకులు ఉదయ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నూతన గృహప్రవేశం చేసిన ఉదయ్ కుటుంబ సభ్యులకు చంద్రశేఖర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులు నీటిని పొదుపుగా వాడుకుంటే..

# రెండవ పంటకు అవకాశం : ఎమ్మెల్యే సోమిరెడ్డి

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం జాఫర్ సాహెబ్ డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని కోడూరు కాలువ మరమ్మత్తు పనులను శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిస్ట్రిబ్యూటరీ ద్వారా కనుపూరు కాలువ సర్వేపల్లి కాలువ జాఫర్ సాహెబ్ కాలువ పరిధిలోని సుమారు లక్ష ఎకరాలకు రెండవ పంటకు నీరు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. సోమశిల రిజర్వాయర్లో సుమారు 50 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. కొందరు పనుల కారణంగా రెండవ కారుకు నీటి సరఫరా వద్దని చెప్పడం జరిగిందని ఒక టీఎంసీ 16 వేల ఎకరాలకు సరిపోతుందన్నారు. గతంలో వైకాపా పాలనలో నీటి దుర్వినియోగం జరిగిందన్నారు. పదివేల ఎకరాలకు సుమారు నాలుగు టిఎంసిల నీటిని వృధా చేశారని విమర్శించారు. ఒక్క సర్వేపల్లిలోనే 150 కోట్ల మేర దుర్వినియోగం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నీటిని సక్రమంగా పొదుపు చేసుకొని రెండవ కారుకు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డితో పాటు జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు వరిగొండ నేత కోడూరు



శ్రీనివాసులు రెడ్డి (చినబాబి రెడ్డి), చావా కోటయ్య నాయుడు గుడ్లూరు గోపాల్ నాయుడు చావా రమేష్ నాయుడు మన్నెం జితేంద్ర మన్నెం మధుసూదన్ గౌడ్, కొణతం రఘు బాబు, వల్లభనేని వంశీ ప్రసాద్, చావా రవీంద్ర నాయుడు రమణారెడ్డి, చేవూరు శ్రీనివాసులు, శ్రీహరి, చెరుకూరు పరంధామనాయుడు, ఇరిగేషన్ ఏఈ షేక్ మాలిక్ ఆలీ, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, రైతులు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వాసిలిలో ముమ్మరంగా కిషోరవికాశం కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలిలో శుక్రవారం ఐసీడిఎస్ సూపర్వేజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో లాజిస్టిక్స్ కార్యకర్తలు కిషోరవికాశం కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు ఐసీడిఎస్ సిడిపివో పి.సునీలత అతిథిగా హాజరయ్యారు. కిషోర బాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా రాలీ, మానవహారం, తల్లికివందనం కార్యక్రమాలు, అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిని పూజించే తల్లికి వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సిడిపివో సునీలత మాట్లాడుతూ.. కిషోర బాలికలు ఆరోగ్యావంతంగా ఉండాలన్న లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనతకు గురికాకుండా చూసుకోవాలని ఆమె కోరారు. కిషోరవికాశం, పునరుత్పత్తి, బాల్య వివాహల వలన కలిగెడి అనర్దాలు తదితర అంశాలగురించి సునీలత వివరించారు. సూపర్వైజర్ నారాయణమ్మ ప్రసంగించగా అంగన్వాడీ కార్యకర్తలు సరస్వతి, వెంకటలక్ష్మి, నరసమ్మ, సచివాలయ సిబ్బంది, కిషోర బాలికలు, వారి తల్లులు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను : మంత్రి నారాయణ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** భగత్ సింగ్ కాలనీవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి.. ఇంటి పట్టాలు ఇచ్చేందుకు క్యాబినెట్ మీద ఒత్తిడి తీసుకొచ్చినట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈ ఒక్క నిర్ణయంతో 1400 కుటుంబాలలో వెలుగులు నింపినట్లు ఆయన స్పష్టం చేశారు. భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన తరువాత అయన భగత్ సింగ్ కాలనీలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ సంబరాలు అంబరాన్ని అంటాయి. అడుగడుగునా మంత్రి పొంగూరు నారాయణకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.. గుమ్మడికాయతో దిష్టి తీసి.. థాంక్యూ నారాయణ సార్ అంటూ ప్ల కార్డులు చేతపట్టి జేజేలు పలికారు. భగత్ సింగ్ కాలనీలో డోరు టు డోర్ వెళ్లిన మంత్రి నారాయణ.. శుభవార్తను నిరుపేద ప్రజలకు చెప్పారు. భగత్ సింగ్ కాలనీవాసులను గత ప్రభుత్వం మోసం చేస్తే.. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే వారి సమస్యను పరిష్కరించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. త్వరలోనే సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదగా పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అయన వెల్లడించారు. ప్రజలకు మేలు చేయడమే తనకు వచ్చుని.. అబద్ధాలు చెప్పి మోసం చేయడం రాదన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న





ప్రతి సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరిస్తానని మంత్రి స్పష్టం చేశారు. పేద కుటుంబంలో పుట్టిన తనకు చదువుతోపాటు తల్లిదండ్రులు సంస్కారాన్ని నేర్పారని, పేదల కష్టాలు వారి అవసరాలు తనకు తెలుసన్నారు. 2014 – 19 సమయంలో 5200 కోట్ల రూపాయలతో నెల్లూరు సిటీని అభివృద్ధి చేస్తే.. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టేసిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో లబ్ధి కోసం భగత్ సింగ్ కాలనీ వాసులకు వైసీపీ దొంగ పట్టాలి ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోను కోసం వెళ్తే పట్టాలు చెల్లవని కాలనీ వాసులకు బ్యాంకర్లు చెప్పారని.. ఆ విషయం ఎన్నికల సమయంలో కాలనీవాసులు తన దృష్టికి తీసుకు వచ్చారని మంత్రి గుర్తు చేశారు. శాశ్వత పట్టాలు ఇప్పిస్తానని ఆనాడు ఇచ్చిన మాటని ఇప్పుడు నిలబెట్టుకున్నారని.. పార్టీలతో పని లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు నాయుడుకి మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వైఓ నందన్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు,కార్పొరేటర్ షఫియా ముజీర్, 53, 54 క్లస్టర్ ఇంచార్జ్ జహీర్, ముజీర్, అన్వర్, పెంచలయ్య టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేదురుమల్లికి ఘనంగా నివాళులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి దివంగత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 11వ వర్ధంతిని పురస్కరించుకుని నెల్లూరు ఇందిరా భవన్లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాల సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు సివి శేషారెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా వ్యక్తిగా పార్లమెంటరీ సభలన్నిట్లో ఎన్నికైన ఏకైక వ్యక్తిగా, మాజీ ముఖ్యమంత్రిగా ఎన్నో మంత్రి పదవులను అధిష్టించిన గొప్ప వ్యక్తి నేదురు మల్లి జనార్ధన్ రెడ్డి అని కొనియాడారు. రైతు బాంధవుడు, సామాన్యులకు రాజకీయ గురువుగా ఓనమాలు దిద్దిన మహనీయుడు జనార్ధన్‌రెడ్డి అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకుమార్ రెడ్డి సూచన మేరకు పేదలకు దుప్పట్ల పంపిణీ, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కోటేశ్వర్ రెడ్డి, ఏసు నాయుడు కాంగ్రెస్ నాయకులు ఏటూరు శ్రీనివాసులరెడ్డి ఎల్.సురేష్, ఫయాజ్, హుస్సేన్ బాష, సంజయ్, అడ్వకేట్ సుధీర్, శ్రీరాములు, మోహన్, అల్లావుద్దీన్, మల్లికార్జున్ రెడ్డి, రెహమాన్, ఇర్ఫాన్, మల్లి కిషోర్ నివాళులర్పించారు.

## సోమిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల విహారయాత్రకి కాశ్మీర్ వెళ్లిన సోమిశెట్టి దంపతులపై పహల్గాంలో ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన సోమిశెట్టి మసూదన్ రావుకు నివాళులు అర్పించుటకు కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల సహాయక మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ శుక్రవారం నెల్లూరు జిల్లా కావలిలో వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, మధుసూదన్ రావు భార్య కామాక్షి ప్రసన్నను వారి పిల్లలతో కొద్దిసేపు మంత్రి మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి తోపాటు కావలి, జిల్లా బిజెపి నేత అమరా సుబ్బారావు, నాయకులు ఉన్నారు.

## మైనార్టీ ఋణాలకు దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీఓ

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెనకబడిన వారికి జీవనో జీవనోపాధి కల్పించు నిమిత్తం 16 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణాలు అందజేయుటకు ఈనెల 25వ తేదీ లోపల ముస్లిం, సిక్, బుద్ధిష్ట్, జైన్, పార్సి కమ్యూనిటీ వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీఓ ఎస్.వసుంధర దేవి కోరారు. లక్ష రూపాయలు లోన్లు 13, రెండున్నర లక్ష రూపాయల లోన్లు 2, మూడు లక్షల రూపాయలు లోన్లు 1 మొత్తం 16 మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణాలు అందజేస్తామని తెలిపారు. అగ్రికల్చర్ సెక్టార్, ట్రాన్స్‌ఫోర్ట్ సెక్టార్, ఇండస్ట్రీస్ సెక్టార్, సర్వీస్ సెక్టార్, బిజినెస్ సెక్టార్ క్రింద ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సబ్సిడీ ఋణాలకు దరఖాస్తు చేయువారు వారి దరఖాస్తును ఏపీఓబీఎంఎంఎస్ నందు ఈనెల 25వ తేదీ లోపల ఆన్‌లైన్ చేయవలేనని, దరఖాస్తుదారుడు కులము సర్టిఫికేట్, పుట్టిన తేదీ సర్టిఫికేట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్బుక్, సెల్ ఫోన్ నంబర్ తీసుకుని ఆన్‌లైన్ సెంటర్స్ నందు గాని సమీప సచివాలయాలలో గాని దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీఓ ఎస్.వసుంధర దేవి తెలిపారు.

# భూ దురాక్రమణ కాదు, మాది డి ఫామ్ పట్టా !

- డీ ఫారమ్ పట్టా ఉన్న మా మీద మీ అక్కసు ఎందుకు
- టీడీపీ మాజీ ఎంపీటీసీ సభ్యులు గురజాల వెంకటరమణయ్య ఆవేదన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మేము ఎక్కడా భూమినీ దురాక్రమణ చేయలేదని, డీ ఫారామ్ పట్టా పొంది ఉన్నామని, అభూత కల్పనలు ప్రచార చేయవద్దని, మాజీ ఎంపీటీసీ సభ్యులు గురజాల వెంకటరమణయ్య పేర్కొన్నారు. శు క్రవారం. వింజమూరులోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1968లో 244/1, నాలుగు ఎకరాల ఐదు సెంట్లు భూమి గురజాల వెంకటరమణయ్య పేరుమీద, 245/1 నాలుగు ఎకరాల 20 సెంట్లు భూమి గురజాల సుబ్బారావు పేరుమీద, 245/2 నాలుగు ఎకరాల 16 సెంట్లు భూమి మంచు రఘురామయ్య పేరు మీద అప్పటి ఉదయగిరి తహసిల్దార్ డీ ఫారమ్ పట్టా ఇచ్చారని పట్టా కాగితాన్ని చూపించారు. అప్పటినుండి ఇప్పటివరకు మొత్తం 12 ఎకరాల 41 సెంటు పొలం, మా ముగ్గురు సాగులోనే ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో, అప్పటి తహసిల్దార్, వైసిపి ప్రభుత్వం ఒత్తిడితో, భూ దురాక్రమణ చట్టం 1905 ప్రకారం 21-01-2022 జనవరిలో రద్దు చేశారన్నారు. ఈ విషయం ఆర్డీవోకి విన్నవిం చిగా, తహసిల్దార్ ఇచ్చిన ఆర్డర్‌ను తప్పుపడు తూ 07-07- 2022న ఆ ఆర్డర్‌ను కొట్టివేయ డం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు అధికారులు రికార్డులలో నమోదు చేయలేద న్నారు. ఈ విషయంపై అనేక పర్యాయాలు, రెవిన్యూ సదస్సులో, గ్రీవెన్స్ డేలో అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ జిల్లా అధికారులు మండల రెవిన్యూ అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ విషయంపై స్థాని క నాయకులు కూడా స్పందించకపోవడం శోచ నీయమన్నారు. ఇదిలా ఉంటే 539/2లో ప్రభు త్వ భూమిని ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్, గోడౌన్లను నిర్మించిన అప్పటి అధికారులు మీనమీసాలు లెక్కిస్తున్నారన్నారు. జిల్లా అధికారులు స్వాధీనపరుచుకోమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదేశాలను పక్కనపెట్టి, వారికి రహమత్ రంగుల కర్మాగారానికి, నిబంధనలకు విరుద్ధంగా, కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం మారిన యంత్రాంగం మారలేదని, వైసీపీ నాయకులే అందలం ఎక్కుతున్నారని, మాకు న్యాయం జరగడం లేదని, కనుక అధికారులు నాయకులు, తగు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# దళిత కుటుంబాల జీవనోపాధిని కాపాడండి : కేవీపీఎస్




## ఆర్డీఓకి కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినతి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వుడ్ కాంప్లెక్స్‌కి పోయే దారిలో పార్కు పక్కన కార్పెంటర్ పనిచేసుకుంటు 25ఏళ్లుగా జీవిస్తున్న 25 కుటుంబాలను వుడ్ కాంప్లెక్స్ యజమానులు, ఏపీఐఐసీ అధికారులు కుమ్మక్కై నిరాశ్రయులను చేసిన దానిపై న్యాయం చేయాలని కోరుతూ నెల్లూరు ఆర్డీవోకి కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మాదాల వెంకటే శ్వర్లు కేవీపీఎస్ నాయకులు ఎన్.రఘురామయ్య ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలు నుంచి 25 దళిత కుటుంబాలు ఏపీఐఐసీ పార్క్ గోడను అనుకొని బెంచీలు స్టూళ్లు కత్తిపీటలు లాంటి చిన్న చిన్న వస్తువుల తయారు చేసుకుని అమ్ముకుంటూ వారి పిల్లలను చదివించుకుంటూ జీవిస్తున్నారని ఇటీవల వుడ్ కాంప్లెక్స్ యజమానులు రోడ్డు పక్కన డ్రైనేజీ కాలవ నిర్మించే నెపంతో ఏపీఐఐసీ అధికారులతో కుమ్మక్కై వీరందరినీ అక్కడి నుంచి తొలగించి రోడ్డున పడేశారని దీనితో వారు తమ జీవనోపాధిని పూర్తిగా కోల్పోయారని పక్కనే ఉన్న పార్కులో చెట్లకింద ఉంటున్నప్పటికీ అక్కడ కూడా వుండ నీయ కుండా తరిమి వేయడంతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని అన్నారు. వెంటనే వారికి ఏపీఐఐసి పార్కు గోడ పక్కనే బొంకులను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించి వారి జీవనోపాధిని కాపాడాలని నెల్లూరు ఆర్డీఓని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కొండా. ప్రసాద్ దేవతాటి సంపత్, మన్నెం వెంకటేశ్వర్లు, మన్నెం తిరుపతయ్య, బుద్దుల శివకృష్ణ, బుద్దుల సురేష్ బుద్దుల శివ, బుద్దుల ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# తోట వెంకటేశ్వర్లుకు ఘనంగా సన్మానం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోనే రెడ్‌క్రాస్ భవన్లో జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు తోట వెంకటేశ్వర్లకు రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి పట్టణంలోని రెడ్‌క్రాస్ ప్రాంగణంలో రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు సర్జాన్ హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా నూతన సభ్యత నమోదులో భాగంగా కావలి పట్టణ జనజ్ఞాన వేదిక అధ్యక్షులు తోటవెంకటేశ్వర్లు అత్యధికంగా 93 సభ్యత్వాలు నమోదు చేసి లక్ష్యాన్ని పూర్తిచేసినందుకు రెడ్‌క్రాస్ అధ్యక్షులు కావలి ఆర్‌డీఓ ఎం.సన్నీ వంశీకృష్ణ, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు. రవిప్రకాష్, డాక్టర్ ఎండీ ఖలీల్ అహ్మద్, బచ్చు వీరాస్వామి చేతులమీదుగా ప్రతిభా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కావలి పట్టణ రెడ్‌క్రాస్‌లో తాను కూడా ఒక లైఫ్ మెంబర్‌గా చేరి తనతో పాటు అనేకమంది మిత్రులను లైఫ్ మెంబర్స్‌గా చేర్పించినందుకు సంతోషంగా ఉంది అన్నారు. తనకు సాధ్యమైనంత మేరకు శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా ఈరెడ్ క్రాస్కు సేవలు అందించేందుకు తోడ్పాటునందిస్తానని, తనకు లభించిన ఈ సన్మానం రెడ్‌క్రాస్ పట్ల మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. రెడ్‌క్రాస్ బాధ్యులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా సివిల్ కోర్టులకు వేసవి సెలవులు



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ సివిల్ కోర్టులకు వేసవి సెలవులు ప్రకటిస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని జిల్లా కోర్టు, అదనపు జిల్లా కోర్టులు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులకు మే 12 నుంచి జూన్ 13 వరకు వేసవి సెలవులు ప్రకటించారు. జిల్లాలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు, అదనపు జూనియర్ కోర్టులు మే 19 నుంచి జూన్ 13 వరకు వేసవి సెలవులు ప్రకటించారు. జిల్లా కోర్టు, అదనపు జిల్లా కోర్టులు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు, ప్రిన్సిపల్ జూనియర్ కోర్టులు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు జూన్ 14 నుంచి పునః ప్రారంభమవుతాయి. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఫ్యామిలీ కోర్టుకు సంబంధించిన వివాదాలు, ప్రమాద కేసులకు క్రిమినల్ కేసులకు ఈ సెలవులు వర్తించవు. ఆయా న్యాయమూర్తుల సెలవులను బట్టి ఆ కోర్టులు పనిచేస్తాయి.

## 11న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ప్రభుత్వ వైద్యశాల సమీపంలో తూర్పు దిశన వెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఐదవ వార్షికోత్సవం, కళ్యాణం ఈనెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ అవధూత టీ నరసింహస్వామి తెలిపారు. 11వ తేదీ ఉదయం ఏడున్నర గంటలకు కార్యక్రమం ప్రారంభించి మధ్యాహ్నం 12:30 గంటలకు కళ్యాణ మహోత్సవం నిర్వహింప బడుతుందని తెలిపారు. మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహింపబడుతుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులు కాగలరని ఆయన కోరారు.

## లోక్ అదాలత్ కోర్టులో ఉద్యోగాలకు దరఖాస్తులు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పర్మనెంట్ లోక్ అదాలత్ కోర్టులో మీడియేషన్ సెంటర్ నందు తాత్కాలిక ప్రాతిపదికన కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎల్‌డీ స్టెనో 1 పోస్టు జనరల్ మహిళకు కేటాయించబడింది. టైపిస్ట్ కం అసిస్టెంట్ 2 పోస్టులు, జనరల్ మహిళ 1, ఎస్సీ మహిళ 1, ఆఫీసు సబార్డినేట్ పోస్టులుబి4, ఓసి మహిళ 1, ఎస్సీ మహిళ 1, బీసీ మహిళ 1, ఓసీ 1, మొత్తం ఏడు పోస్టులకు దరఖాస్తులు 31/5/2025 సాయంత్రం 5 గంటల లోగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో చేరువిధంగా ఇవ్వాలని న్యాయమూర్తి పేర్కొన్నారు.

## మహాయోగ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మహా యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .బుచ్చికమ్యూనిటీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ దొడ్ల కోదండరామిరెడ్డితో కలిసి ఆమె గర్భిణీలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మూల సుప్రజా మాట్లాడుతూ.. గర్భిణీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం మానవతా విలువలతో కూడిన కార్యక్రమమని మహా యోగ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు చెందిన డాక్టర్ పద్మజ, కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సారా రహిత జిల్లాగా నెల్లూరు : కలెక్టర్ ఆనంద్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాను సారా రహిత జిల్లాగా జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రకటించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ వారి చాంబర్‌లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నాటుసారా నిర్మూలనకు చేపట్టిన చర్యలను ఎక్సైజ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవోదయం 2.0 కార్యక్రమంలో జిల్లాలో నాటుసారా నిర్మూలనకు ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలోని కావలి, బుచ్చిరెడ్డిపాలెం ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని రెండు మండలాల్లో మొత్తం ఐదు గ్రామాలను నాటుసారా గల గ్రామాలుగా గుర్తించి గత మూడునెలలుగా రెవెన్యూ, పంచాయతీరాజ్, అటవీశాఖల సమన్వయంతో ఎక్సైజ్ అధికారులు నాటుసారా నివారణకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా నిర్వహించారన్నారు. నాటూసారా వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అర్థమయ్యేలా పోస్టర్లను రూపొందించి చైతన్యం కలిగించినట్లు చెప్పారు. జిల్లాలోని ఐదు గ్రామాలను విడతలవారీగా నాటుసారా రహిత గ్రామాలుగా, రెండు మండలాలను సారారహిత మండలాలుగా గ్రామ, మండలస్థాయిలో తీర్మానించినట్లు చెప్పారు. జిల్లాలో నాటుసారాపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్ నెల్లూరుజిల్లాను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఇక నుంచి జిల్లాలో ఎక్కడా కూడా నాటుసారా తయారీ, సరఫరా, అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని పటిష్ట నిఘా కొనసాగించాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి సౌజన్య, డిప్యూటీ కమిషనర్ టి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎ.శ్రీనివాసులునాయుడు, ఎక్సైజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను ఆహ్వానించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గంలో మే 15న 339 అభివృద్ధి పనులకు సంబంధించి ప్రారంభోత్సవ కార్యక్రమం ఉండడంతో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కి ఆహ్వాన పత్రికను తెలుగు దేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్‌లో పూర్తయిన పలు పనులను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, క్లస్టర్ ఇంచార్జ్ షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పేదల గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ వారి చాంబర్‌లో ఎన్టీఆర్ హౌసింగ్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇళ్ల నిర్మాణ దశలను పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆప్షన్ - 3 కింద లబ్ధిదారులకు కాంట్రాక్టర్లు నిర్మిస్తున్న ఇళ్లను ఇంజనీరింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. నల్ల రేగడి నేలల్లో నిర్మిస్తున్న ఇళ్ల పునాదుల నాణ్యతను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి సర్టిఫై చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లేని ఇళ్లను ముందుగానే గుర్తించి పునాదులను దృఢంగా నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని ఇళ్ల నిర్మాణాలు పటిష్టంగా నిర్మించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పరిశీలించేందుకు ఇంజనీరింగ్ నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. పీఎంఏవై ఎన్టీఆర్ హౌసింగ్ పథకం ద్వారా నూతన ఇళ్ళ మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల ఎస్ఈలు గంగాధర్, వెంకటరమణ, విజయన్, అశోక్ కుమార్, డిఇలు జహీరుద్దీన్, నారాయణరెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదపిల్లలకి సరస్వతి నిలయంగా వీఆర్ హైస్కూల్ : మంత్రి నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పేద విద్యార్థులకు సరస్వతీ నిలయంగా వీఆర్ హైస్కూల్‌ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. శుక్రవారం వీఆర్ హైస్కూల్ ఆధునికరణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. త్వరితగతిన పనులు చేపట్టాలంటు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్‌సీసీ ఆధ్వర్యంలో పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ఏడాదికి వెయ్యి మంది విద్యార్థులు చొప్పున ఐదేళ్ల కు 5000 మంది పేద విద్యార్థులకు అడ్మిషన్లు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 6 నుంచి 10వ తరగతి వరకు స్కూల్ సమీప ప్రాంతాలలో ఉన్న పిల్లలకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తామని, మిగిలిన పిల్లలకు ఉచితంగా ట్రాన్స్‌ఫోర్ట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. పౌష్టికాహారాన్ని కూడా ఉచితంగా అందిస్తామని కార్పొరేట్ తలదన్నే రీతిలో సౌకర్యాలు కల్పిస్తామన్నారు. భారత దేశంలోనే మోడల్ స్కూల్‌గా వీఆర్‌ని నిలబెట్టడమే తన లక్ష్యమని మంత్రి నారాయణ తన ఉద్దేశాన్ని స్పష్టం చేశారు. విఆర్ హైస్కూల్లో చదివే పిల్లల కుటుంబాలను పి4 కింద అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదగా త్వరలో విఆర్ హైస్కూల్ను ప్రారంభిస్తామని ఆయన మీడియాకు తెలిపారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నందన్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేతరెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, 45వ డివిజన్ ప్రెసిడెంట్ సుజన్, వైస్ ప్రెసిడెంట్ చిరంజీవి, జనరల్ సెక్రటరీ కృష్ణారావు, యూనిట్ ఇన్‌చార్జ్ మహేష్, బూత్ కన్వీనర్ లత, అనిల్ టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- ఇళ్లల్లోకి చేరుతున్న డ్రైనేజీ నీరు
- పట్టించుకోని అధికారులు
- రోగాల బారిన పడుతున్న జనం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది. రోడ్లు, వీధుల్లో మురికి నీరు నిలిచి అపరిశుభ్రంగా తయారయ్యాయి. జలదంకి పట్టణంలో డ్రైనేజీ మురికి నీరు ఇళ్లల్లోకి చేరుతుంది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా జనం రోగాల బారిన పడుతున్నారు. మండలంలో కొన్ని గ్రామాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్యం లోపించింది. దీనికి తోడు చిన్నపాటి వర్షం వచ్చిన ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వర్షపు నీరు నిలిచి అపరిశుభ్రత నెలకొంటుంది. కొన్ని ప్రాంతాల్లో చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలతో కుప్పలుగా పేర్కొని పోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో దోమల బెడద ఎక్కువైంది. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న గ్రామాల్లో ఫాగిన్ చేయించలేదు పంచాయితీల్లో తగినంత వారి సిబ్బంది లేక వేతనాలు చెల్లించకపోవడంతో వారు పిచికారి చేయడం లేదు. దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పారిశుద్ధ్యం లోపించింది ఆర్డబ్ల్యూఎస్ తమ పంచాయితీ, ఆరోగ్య సిబ్బంది సమన్వయ లోపంతో పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు చేపట్టడం లేదు. మొక్కుబడిగా పారిశుద్ధ్యం పనులు చేయిస్తున్నారు. అధికారులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండడంతో రోజులు అనారోగ్యానికి గురవుతున్నారు. మలేరియా నివారణ కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, స్వచ్ఛ కార్యక్రమాలు, ఆరోగ్యపరమైన కార్యక్రమంలో అధికారులు ఫోటోలకే పరిమితమై అయ్యారన్న విమర్శలు వస్తున్నాయి.

## పెంచలకోనలో వైభవంగా ధ్వజారోహణం





**రాపూరు, మేజర్‌న్యూస్ :** పెంచలకోనలోని శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు విజయవంతం కోసం గరుత్మంతుని ద్వారా సకల దేవతలకు ఆహ్వానం పలికారు. ధ్వజస్తంభం వద్ద గరుత్మంతుని చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి ధ్వజస్తంభం పైకి ఎగురవేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చి ఆలయంలో గిరి ప్రదక్షిణలు చేశారు.

**కోడిముద్దల కోసం భక్తుల ఆరాటం :** బ్రహ్మోత్సవాల్లో జరిగే ధ్వజారోహణంకి ప్రత్యేకత ఉంది. గరుత్మంతునికి పూజలకు ఉపయోగించిన ప్రసాదం స్వీకరిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇందులో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకొని ప్రసాదం కోసం పోటీ పడ్డారు.

## బాల్య వివాహాలపై అవగాహన



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని ఎస్టీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో కిశోరి వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కిశోరి బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. బాల్యవివాహాలు చేసుకోవడం వలన కలిగే ఆరోగ్య సమస్యలు గురించి కిశోరి బాలికలకు వివరించారు. చిన్న వయసులో గర్భం దరించడం వలన మత శిశువు మరణాలకు ఇతర ప్రమాదాలకు దారితీస్తుంది. అలాగే తెలియిన వారికీ జీవిత కాలం ఆరోగ్య సమస్యలు దారితీస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సురేఖ, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణ, అంగన్ వాడి టీచర్స్ మాధవి, జ్యోతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లేని ప్రాంతాలు

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలంలోని ఆయా విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో శనివారం జంగిల్ కటింగ్ కారణంగా క్రింద తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ బి.సుకుమార్ తెలిపారు. తోటపల్లి గూడూరు సౌలిపేట మండపం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో పేదూరు ఈదూరు వరకవిపూడి పాపిరెడ్డిపాలెం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## కొత్త రేషన్ కార్డులు దరఖాస్తులు స్వీకరణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో తహసిల్దార్ లాజరస్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండల పరిధిలో అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజలు తమ గ్రామ సచివాలయం నందు కొత్త రేషన్ కార్డులకు, మార్పులు చేర్పులు, కార్డు విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్నవారిని తొలగించడం, కార్డు సరెండర్ చేయడం ఇలా అనేక రకాల సేవలను తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులకు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఈ రేషన్‌కార్డు సేవలు 07-05-2025 నుండి 07-06-2025 వరకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి జమీర్ బాషా, మండల స్థాయి అధికారులు, రూరల్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం సరఫరా నిలిపివేత



**బోగోలు, మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదారులకు అధికారులు విజ్ఞప్తి నేడు బోగోల మండలంలోని 33/11 కేవి సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మత్తులకు సంబంధించి విద్యుత్ సరఫరా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మరమ్మత్తుల నిమిత్తం చెంచులక్ష్మి పురం ఎస్ఎస్, జక్కపల్లి గూడూరు ఎస్ఎస్, వడ్డెపాలెం ఎస్ఎస్, మంగమూరు ఎస్ఎస్ పరిధిలో మరవత్తుల కొరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని కావున ప్రజలు సహకరించాలని బోగోలు మండల ఎలక్ట్రికల్ ఏఈపిసి జడ రాయ్ ఒక ప్రకటనలో తెలిపారు.

### ఘనంగా కాశీపాళెంశ్రీ పోలేరమ్మ
## ఆలయ వార్షికోత్సవం వేడుకలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి పట్టణంలోని కాశీపాళెం పోలేరమ్మ ఆలయ ఏడోవ వార్షికోత్సవ పూజాకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కౌన్సిలర్ వైష్ణవి, వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని గ్రామ ఊరేగింపు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా అలఘునాధుని కళ్యాణోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు తుర్పువీధిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలఘునాథస్వామి దేవస్థానం నందు అభిషేకాలు, కళ్యాణోత్సవం కార్యక్రమాలు జరిగినవి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో స్వయంగా వారే పాల్గొని స్వామివారికి అభిషేకం నిర్వహించడం విశేషం అదేవిధంగా రాత్రికి స్వామివారి కల్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అర్చకులు విశ్వనాదం శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో అందరూ కూడా గ్రామంలోని పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## రెండో పంటలో సాగునీరు పొదుపుగా వాడుకోండి

▸ రైతులకు సూచించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రెండో పంటలో సాగునీరు రైతులు పొదుపుగా వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన పొట్టెంపాడు గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన కాలనీలో పర్యటించారు. కాలనీ వాసుల సమస్యలను వారంలో పరిష్కారం చేస్తామని సర్వేపల్లి ఎమ్మెల్యే భరోసా కల్పించారు. త్రాగునీరు సమస్యను పరిష్కరించడంతో పాటు పొజిషన్ సర్టిఫికెట్లు త్వరగా ఇచ్చే విధంగా తగిన ఆదేశాలను సంబంధిత శాఖ అధికారులకు ఇచ్చారు. వాగు కాలువ మరమ్మతులను రైతులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బట్టేపాడులో కిషోర వికాశ కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బట్టేపాడులో శుక్రవారం కిషోరవికాశం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ పి. సునీలత పర్యవేక్షణలో సూపర్వేజర్ ఎన్.నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిపిన అవగాహనా సదస్సులో నాగేశ్వరమ్మ ప్రసంగించారు. కిషోరవికాశం, తల్లికివందనం, పునరుత్పత్తి, బాల్యవివాహాలు, రక్తహీనత, పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు భారతి, తిరుపతమ్మ, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి చలివేంద్రం ప్రారంభం



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పోకలవారి పల్లె గ్రామానికి చెందిన కాకి జాన్, చిన్నయ్య, సంతోషమ్మ, జ్ఞాపకార్థం ఖాకీ సాల్మన్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం సీతారాంపురం మండల సీనియర్ నాయకులు మాజీ కన్వీనర్ మొత్తం శెట్టి చెన్నకేశవులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చింతల శ్రీనివాసులు ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి జాషువా సంగతుల తిరుపతి కాకి సాల్మన్ తదితరులు చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాల్మన్ రాజు మాట్లాడుతూ.. వేసవి లో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఈ మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## మధుకైటుబవవధ అలంకారం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలో స్వయంభుగా వెలసిన శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం నందు వసంతోత్సవంలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లు శ్రీ మధుకైటుబవవధ అలంకారంలో దర్శనం ఇచ్చినారు. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా వెంకట సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. ఈ వేడుకలు తిలకించడానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దేవస్థానం వారు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించినారు.దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్యభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## లోక్ అదాలత్ హెడ్ క్లర్క్ పోస్టుకు దరఖాస్తులు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో హెడ్ క్లర్క్ పోస్ట్ భర్తీ చేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తూ నెల్లూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు హెడ్ క్లర్క్ పోస్టుకు సంబంధించిన పూర్తి వివరాలు నెల్లూరు ఈ కోర్ట్ నెల్లూరు వెబ్‌సైట్‌లో ఉన్నాయని అభ్యర్థులు పరిశీలించి దరఖాస్తులు పంపాలని న్యాయమూర్తి సూచించారు. తాత్కాలిక ప్రాతిపదికన ఈ పోస్టును భర్తీ చేస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు.

## ముగిసిన సీతారాముల ఉత్సవాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బండగానిపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీతారాముల ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజు స్వామివార్లకు వసంతోత్సవం పారువేట కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారికి కాయ కర్పూరం అంద చేసి ముక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.